# ట్రేడ్ యూనియన్

కామ్రేడ్స్,
మనందరం గత పద్దినాలబట్టీ సమ్మె సేత్తున్న సంగతి మీకు సెప్పక్కర్లే మన కనీసకోరికలగేం. పదిరూపాయలు జీతాలు పెంచమన్నాం సైకిలెట్టుకోవడానికి టాండ్ అడిగాం... తిళ్ళుతిండానికి ఓ డైనింగ్ శాలడిగాం...మనం కష్టపడి సెవటోడ్చిపనిసేత్తున్నాం. కార్మికసోదరులంతా నిబ్బరంగా వుండాల. ఇయాల సాగించాల. ఈ రీతే నిరాహార దీచ్చలు సాగించాలా. మరి ఢిల్లీకి హయిదరాబాద్ కి అరిజెంటుగా ఎల్లాలా.... కరుసుల కోసం మీకు తోచినవి పదిపైసల నుంచి ఎంతయినాసరే అక్కడెట్టిన సమ్మె నిధి డబ్బాలోవేయాల్సిందిగా మనవిసేత్తున్నా మనందరం ఐకమత్తంగా వుండాల సెలవ్. అని కుర్చీలో కూర్చున్నాడు ఆ ఫేక్టరీ వర్కర్స్ యూనియన్ హానరరీ



నేనుఇమానంలో హైదరాబాదెల్లిమనముఖ్యమంత్రిగోరితోను,కార్మికమంత్రిగోరితోను మాటాడుతా. ఆళ్ళు ఇనకపోతే ఢిల్లీ ఎల్లి ప్రధాన మంతిరితో మాటాడుతా. మన కార్మికుల కష్టాలు వారికి మనవిసేసి వారు మన ఫేక్టరీ మేనేజిమెంటు వారికి బుద్ధి సెప్పి మనకి రావలసినవన్నీ ఇప్పించేలా సేత్తా...నాతోపాటు మన యూనియన్ కార్యదర్శి పానకాలరాజుగారు కూడా వస్తారు. కామ్రేడ్స్ మేం ఆదోరానికల్లా ఇక్కడుంటాం. ఎన్ని కష్టాలొచ్చినా, ఎవరు బలవంతపెట్టినా మీరు సమ్మె కొన ప్రెసిడెంట్, మాజీ కౌన్సిలర్ నిశాని రాజు.

యూనియన్ జిందాబాద్!

కార్మికుల ఐక్యతా వర్థిల్లాలి!

× × ×

ఆరాత్రి ఆ వూళ్ళో ఓ ఫైవ్‌స్టార్ హోటల్ లో అందమైన అతివలు అందచేస్తున్న ఫారిన్ విస్కీ తాగుతూ కార్మికుల సమస్యలు చర్చిస్తున్నారు ఆఫ్యాక్టరీ మేనేజిమెంటువారు, యూనియన్ సెక్రటరీ పానకాలరాజు, యూనియన్ గౌరవ అధ్యక్షుడు నిశానీ రాజు.

"మరీ మనిషికి పదేసి పెంచమనడం బాలేదు. స్ట్రైయిక్‌పిరియడ్ పనిచేయండే ఎలా జీతం ఇమ్మంటారు' అన్నాడు ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ పాల్.

"దేవుడొచ్చి సెప్పినా వినరువాళ్ళు" అన్నాడు నిశాని రాజు.

"ఆరు రూపాయలు కార్మికుడికి, ఒక రూపాయి మీకు స్ట్రైయిక్‌పిరియడ్ జీతం కోతని వాయిదాల పద్ధతిమీద నెల నెలా కోసుకోడానికి, సైకిల్ స్టాండు వెంటనే కట్టడానికి, కొద్దినెలల్లో డైనింగ్ హాలు కట్టించడానికి మీరు వాళ్ళని ఎలాగైనా



ఒప్పించాలి" అన్నాడు మేనేజింగ్ డైరక్టర్

"ఐదురూపాయలు కార్మికుడికి, రెండ్రూపాయలు నాకు వేసుకోండి. మీరన్నట్టు మిగిలిన వాటికి, ఐదురూపాయిలకి వాళ్ళని ఒప్పించి మూడ్రోజుల్లో వారు పనిలోకి వచ్చేలా సేత్తా!

"థాంక్స్! హోటల్ ఎలా వుంది... ఎడ్వాన్సుగా ఖర్చులకి ఈ రెండువేలు ఉంచండి. మద్రాస్‌నించి "ఊర్వశి"ని తెప్పించాం మీ కోసం... రెస్ట్ తీసుకోండి... వస్తాం... గుడ్‌నైట్ అంటూ సెలవు పుచ్చుకున్నారు ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్‌వారు.

"కార్మికుల దగ్గిర సమ్మె నిధికోసం వసూలుచేసిన పదివేలలో నా పావలా వాటా తీసుకున్నాను. మిగిలినది మీ దగ్గిరుంచండి' అని చిన్న కాష్‌బాగ్ ఇచ్చాడు యూనియన్ సెక్రటరీ.

"ఆ డ్రైవర్ నంజకొడుక్కి చెప్పావా ఎల్లుండి రాత్రి మనల్ని కార్లో అనకాపల్లి స్టేషన్‌లో దిగ్గేయాలని. గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో ఆదివారం ఉదయం రావాలి ఇక్కడికి మళ్ళీ. వాల్తేరు స్టేషన్‌లో మనగురించి దండలతో ఎదురుచూస్తారు జనం మనమీద కొండంత ఆశతో.

"అన్నీ సవ్యంగా ఏర్పాటుచేసా మీరు ఎల్లుండిదాకా "ఊర్వశి"తో అరస్టు అవండి, రూంనెంబరు సెవెన్‌లో శోభ నాకోసం ఎదురుచూస్తోంది. గుడ్‌నైట్ అన్నాడు సెక్రటరీ.

గుడ్‌నైట్! ●

భమిడిపాటి అనంత నారాయణ